మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 4.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 120 || వెల (Price) రూ.6.50 | విదియ

శుక్రవారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-02. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్లపక్షం తిథి: విదియ తెల్లవారుజామున 5-31 వరకు. నక్షత్రం: చిత్త సాయంత్రం 6-38 వరకు. వర్జ్యం: రాత్రి 12-55 నుంచి రాత్రి 2-43 వరకు. రాహుకాలం: ఉదయం 10-35 నుంచి పగలు 12-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-28 నుంచి పగలు 1-15 వరకు. అమృతకాలం: ఉదయం 11-24 నుంచి పగలు 1-12 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## మా ఇండ్ల జోలికి రావొద్దు ఉయ్యాలో..

రేవంత్‌రెడ్డిపై మూసీ బాధితుల బతుకమ్మ పాట

బుద్ధి తెచ్చుకోవాలంటూ పలు డివిజన్లలో ఆట


సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియో › 2

## ‘బతుకమ్మ’పై పోలీస్ జులుం › 2

ట్రాక్టరు, ట్యాంకరు అడ్డుపెట్టి ఆడకుండా అడ్డగింత

కాంగ్రెస్ నేతల ఒత్తిడికి తలొగ్గిన అధికారులు

ఖమ్మం జిల్లా భీమవరం గ్రామంలో ఘటన




# రెడ్ మార్కింగ్‌లో లక్షన్నర ఇండ్లు?

### కలవరపెడుతున్న మూసీ సుందరీకరణ మ్యాప్

- రివర్ బెడ్ పరిధిలో ఐదారు వేల లోపు నిర్మాణాలే
- బఫర్‌జోన్ దాకా విస్తరిస్తే భారీ సంఖ్యలో కూల్చివేతలు
- ఇప్పటికే రివర్‌బెడ్ పరిధిలో మొదలైన కూల్చివేతల పర్వం
- సుందరీకరణ ప్రాజెక్టులో కనిపించని భూసేకరణ ప్రక్రియ
- నేలకూల్చే నిర్మాణాల లెక్కపై స్పష్టత ఇవ్వని యంత్రాంగం

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): మూసీ సుందరీకరణలో భాగంగా దాదాపు లక్షన్నర ఇండ్లు నేలమట్టం కాబోతున్నాయా? మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) రూపొందించిన గూగుల్ మ్యాప్‌ను పరిశీలిస్తే ఈ సందేహమే కలుగుతున్నది. ఈ మ్యాప్ ప్రకారం.. ఎఫ్‌ఆర్‌ఎల్ (ఫుల్ రివర్‌లెవల్) గీత లోపు ఉన్న నిర్మాణాలే పుట్టగొడుగుల్లా కనిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం అక్కడి నుంచి బఫర్‌జోన్‌ను లెక్కిస్తే, దాని పరిధిలోకి వచ్చే వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. దీంతో సుందరీకరణ ప్రాజెక్టు తమ పాలిట పిడుగుగా మారుతుందనే ఆందోళన వారిలో › 2వ పేజీలో

తెలంగాణలోని ప్రభుత్వ స్థలాల పరిరక్షణే తమ ధ్యేయమని రేవంత్ రెడ్డి సర్కార్ చెప్తున్నది. హైడ్రా ఏర్పాటుకు దీన్ని ఒక కారణంగా కూడా చూపిస్తున్నది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్నందునే చెరువులు, మూసీ తీరంలో ఇండ్లను కూల్చివేస్తున్నట్టు అది సమర్థించుకుంటున్నది. అయితే ఒకవైపు ప్రభుత్వ స్థలాలను కాపాడటమే తన లక్ష్యమని చెప్తూ పేదల ఇండ్లను బుల్డోజర్లతో కూలగొడుతున్న ప్రభుత్వం మరోవైపు అత్యంత విలువైన ప్రభుత్వ భూములపై పెద్దలు కన్నేస్తే మిన్నకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. కొండొకచో హైదరాబాద్‌లోని వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని బడావ్యాపారులకు, పాలకపార్టీ ముఖ్యులకు కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న విమర్శలూ వినవస్తున్నాయి. దేశంలోనే పేరుమోసిన, రాహుల్‌గాంధీ నిత్యం విమర్శించే వ్యాపారవేత్త గౌతమ్ అదానీ బుధవారం హైదరాబాద్‌కు రావడం, రాష్ట్ర రెవెన్యూ మంత్రితో రహస్య సమావేశం జరపడం ఈ విమర్శలకు బలంచేకూరుస్తున్నది.

### 225 ఎకరాల ‘రాజీ’కీయం?

3,500 కోట్ల సర్కారు భూమి ధారాదత్తం!

రేపటి సంచికలో

# ఆరు వేల కోట్ల కోసమేనా కోహినూర్ భేటీ!

- హైదరాబాద్ రాయదుర్గం గుట్టపై అత్యంత విలువైన భూమి
- ఉమ్మడి రాష్ట్రంలో నకిలీ పత్రాలతో చెరపట్టిన ఏపీ ఎమ్మెల్యే
- అది ప్రభుత్వ భూమి అని కొట్లాడి కాపాడిన జాయింట్ కలెక్టర్
- ఆ భూమిని అదానీతో కొనిపించిన సన్నిహిత ఐఏఎస్ అధికారి
- సర్కారు ఆధీనం నుంచి విడిపించుకోడానికి అదానీ యత్నం
- అందులో భాగమే మంత్రి పొంగులేటితో రహస్య మంతనాలు
- గురువారం సర్కారీ పెద్దతోనూ ఖరారైన అపాయింట్‌మెంట్
- విషయం బయటకు పొక్కడంతో వాయిదా పడిన సమావేశం
- ఎజెండాలో పాతబస్తీ కరెంట్ బిల్లుల కలెక్షన్ ప్రాజెక్టు కూడా!

› 2

# హిమాచల్‌లో టాయ్‌లెట్ ట్యాక్స్



### కాంగ్రెస్ సర్కారు నిర్వాకం

ఒక్కో మరుగుదొడ్డిపై నెలకు రూ. 25 పన్ను

మంచినీటికి 70.. మురుగుకు మరో 30

షిమ్లా, అక్టోబర్ 3: ఉచితాల పేరుతో ఊదరగొట్టి హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ప్రజలు చెంబట్క పోయేందుకు కూడా భయపడే పరిస్థితులు తీసుకొచ్చింది. అలవికాని హామీలు అమలు చేసేందుకు ప్రజల నుంచి కొత్త పన్నులు వసూలు చేయాలని నిర్ణయించింది. ఆఖరికి మరుగుదొడ్లపైనా పన్ను విధించాలని నిర్ణయం తీసుకున్నది. సాధారణంగా బహిరంగ మల విసర్జనను నిర్మూలించడానికి ప్రభుత్వాలు మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తాయి. మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రజలకు నిధులు మంజూరు › IIవ పేజీలో



సంగారెడ్డి జిల్లా డప్పూర్‌లో హరీశ్‌రావు హాజరైన సమావేశంలో కంటతడి పెట్టుకున్న ఫార్మా బాధిత మహిళారైతు

# నువ్వు సీఎంవా.. బ్రోకరువా?

- అందగా నిలవాల్సిందిపోయి భూములు లాక్కుంటున్నవ్
- మూసీని ఉద్ధరిస్తానని మంజీరను విషతుల్యం చేస్తరా?
- అసైన్డ్ భూములకు పట్టాలిస్తానన్న రాహుల్ జవాబు చెప్పాలి
- జేసీబీలు, పొక్లెయిన్లు వస్తే నేను అడ్డుగా పడుకుంటా
- రైతుల పక్షాన గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్టులో కేసులు వేస్తం
- రేవంత్‌రెడ్డి మెడలు వంచి భూములు కాపాడుతం › 6
- ఫార్మా బాధిత రైతులతో ముఖాముఖిలో హరీశ్‌రావు

మా రొట్టె తిని మమ్మల్నే తరుముతున్నడు.. ఉన్న కొంచెం పొలం రేవంత్ గుంజుకుంటే కడుపు మండుతున్నది - రైతు హన్మంతు





# కిరాయి పేదల హడావుడి అది

### మూసీలో ఇండ్లు కూల్చితీరుతం: సీఎం రేవంత్

- మూసీ, హైడ్రా కూల్చివేతలపై పేదలను ఎగదోస్తున్నరు
- డబుల్‌బెడ్రూం, 25 వేలు ఇస్తున్నం.. సరిపోదా!
- పేదలకు అంతకు మించిన ప్రత్యామ్నాయముందా?
- కొందరి ఫామ్‌హౌస్‌ల రక్షణ కోసమే ఈ రాద్ధాంతం
- అక్రమంగా నిర్మించిన కేవీపీ ఫామ్‌హౌస్‌ను కూల్చొద్దా?
- బాధిత పేదలకు బీఆర్‌ఎస్ రూ.500 కోట్లు ఇవ్వాలి
- పేదలను అడ్డం పెట్టుకొని బీఆర్‌ఎస్ రాజకీయాలు
- ఈటలా.. మోదీ వద్ద పాతికవేల కోట్లు తెద్దాంరా!
- డిజిటల్ సర్వే ప్రారంభంలో ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్, అక్టోబర్3 (నమస్తే తెలంగాణ): కొందరు పేదలను, కిరాయి మనుషులను ఎగదోసి మూసీ, హైడ్రా కూల్చివేతలపై రాజకీయం చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మూసీ కూల్చివేతలపై ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకతపై తీవ్రస్వరంతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ నేతలే చెరువులను ఆక్రమించి ప్లాట్లుగా పేదలకు అమ్మారని, ఇప్పుడు ఆ ఆక్రమణలు ఎక్కడ బయటపడుతాయోనని పేదలను, కిరాయి › 2వ పేజీలో





